## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:105 | మంగళవారం నవంబర్ 11 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి:
## యోగి ఆదిత్యనాథ్



ఉత్తరప్రదేశ్‌లోని అన్ని విద్యాసంస్థల్లో ఇకపై వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

2లో

## జీపీఎస్ స్పూఫింగ్ అనుమానాలు.. రంగంలోకి అజిత్ డోభాల్ ఆఫీస్!

దిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య కారణంగా గతవారం 800 విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.




2లో

## అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి: ప్రధాని మోదీ



2లో

## బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?




### నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
### పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
### పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది
### డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు ప్రక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్:

శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దాలనేది తన ఆకాంక్ష అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.




2లో

## ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత











అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలోజన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది.ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోక్‌నాయక్ పురస్కారాన్ని అందుకున్నారు.

పేజి 2లో

*హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అందెశ్రీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం స్థానిక జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు.*

# ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం..



అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీ.. మూడున్నర గంటలపాటు సాగింది. సుమారు 70 అజెండా అంశాలపై సమావేశంలో చర్చించారు. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు, సంస్థలకు భూముల కేటాయింపుపై సీఆర్డీఏ తీసుకున్న నిర్ణయాలు, వివిధ పరిశ్రమల ఏర్పాటులో భూ కేటాయింపునకు రాయితీలు, రెవెన్యూ శాఖలో పోస్టుల భర్తీ తదితర కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

అజెండాపై చర్చించిన తర్వాత వివిధ అంశాలపై మంత్రులతో సీఎం మాట్లాడారు. మొంథా తుపాను సమయంలో ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు తక్షణసాయం అందేలా చేశారని అభినందించారు. అధికారులతో సమన్వయంతోనే సహాయక చర్యలు వేగంగా అందాయని చెప్పారు. ఆర్టీజీఎస్ నుంచి నిరంతర పర్యవేక్షణతో ప్రాణ, ఆస్తినష్టం తగ్గించగలిగామన్నారు. సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలే వస్తాయని చెప్పారు. అందరూ కలిసి ఎలా కష్టపడి పనిచేశారో స్వయంగా చూశానంటూ మంత్రులను సీఎం అభినందించారు.

పేదలందరికీ ఇళ్ల విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. నివాస స్థలం లేనివారి జాబితా రూపొందించి అందరికీ దక్కేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి



### పలు కీలక అంశాలకు ఆమోదం

## విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

- 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం ▶2
- 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

- క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం
- కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం
- విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం
- పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి ▶2



## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు:
### అయ్యన్న పాత్రుడు



అనపర్తి రూరల్: గత వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. అప్పట్లో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిందని దుయ్యబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయ 41 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాకోటి బిల్వార్చన, కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగాల్లో అయ సోమవారం పాల్గొన్నారు.

పేజి 2లో

## విశాఖ సదస్సులో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి: నారా లోకేశ్



2లో

# తెలంగాణ గర్వకవి- అందెశ్రీ

## ప్రజా కవి అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు

## టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్



మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 10
మహాబూబాబాద్ జిల్లా
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అత్యవసర సమావేశం సీనియర్ నాయకులు తోట. శ్రీరాములు జిల్లా జరిగినది. మొదటగా జిల్లా శాఖ వారికి మౌనం పాటించివారిని స్మరించుకొని నివాళులర్పించడం జరిగింది . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడమైనది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ అందెశ్రీ తెలంగాణ గర్వకవి అని వారు రాసిన జయ జయహే తెలంగాణ గీతం జాతి గుండెల్లో ప్రేరణ నినాదంగా మారిందని వారి మాటల్లో మట్టివాసన వారి గీతంలో గౌరవం కష్టాలనే కవితలుగా మార్చిన మహాకవి ప్రజల గళమై వారి స్ఫూర్తి ఎప్పటికీ తెలంగాణ సమాజం మర్చిపోదని వారు మట్టి మాటలతో మమకారం నింపారని కష్టమును కవితగా మార్చిన మహనీయుడని వారి పదము ఒక దీపముగా మారి తెలంగాణలో జ్ఞాపకంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ మలిదశ పోరాటంలో వారు చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో వి ఇందిరా ఆర్ భాగ్యలక్ష్మి టి రజిత రచ్చ వెంకన్న టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 10
ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో పేలుడు.. హైదరాబాద్‌లో హై అలర్ట్



హైదరాబాద్: ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీలో అలజడి రేగింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద కారులో పేలుడు సంభవించి.. 8 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. ఎర్రకోట పరిసర ప్రాంతాల్లో భీతావహ వాతావరణం నెలకొంది. దీంతో ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. ఎన్ఐఏ బృందాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ సహా పలు నగరాలను కేంద్ర హోం శాఖ అప్రమత్తం చేసింది. ముంబయి, హైదరాబాద్, కోల్‌కతా, బెంగళూరు తదితర నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు, ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ముమ్మర తనిఖీలు సాగిస్తున్నారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా నగరంలో అలర్ట్ ప్రకటించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. పలుచోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్:

మొదటి పేజీ తరువాయి
సికింద్రాబాద్: శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దాలనేది తన ఆకాంక్ష అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు.
" రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం"అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

మొదటి పేజీ తరువాయి
విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారంఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారు తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది.ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు.అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20-30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ కేబినేట్‌లో అభినందించిన సిఎం చంద్రబాబు

మొంథా తుఫాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసినందుకు మంత్రులను సీఎం చంద్రబాబు అభినందించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం సందర్భంగా వారిని అభినందించారు. ప్రతీ మంత్రి స్వయంగా ప్రాంతాల్లో ఉండి ప్రజలకు వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక చర్యలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు టీం స్పిరిట్‌తో పనిచేయడం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని చంద్రబాబు పేర్కొన్నారు. తుఫాను సమయంలో అందరూ ఎలా కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా గమనించినట్టు వెల్లడించారు.

## అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అందెశ్రీ మరణం సాంస్కృతిక, మేధో ప్రపంచంలో తీరని లోటు అని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ప్రధాని పోస్టు పెట్టారు."అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఆయన.. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే, ప్రజల సాంఘిక హృదయ స్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉంది. సామాజిక స్పృహను.. సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన ఆయన విధానం అద్వితీయం. అందెశ్రీ కుటుంబానికి, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"అని మోదీ పేర్కొన్నారు.

## జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు:

మొదటి పేజీ తరువాయి


ఈ సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడుతూ.. "కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు. మూర?త్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని కాపాడారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పని చేస్తుంటే వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారు. జగన్ కేవలం ఓ ఎమ్మెల్యే మాత్రమే. సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమయమే జగన్‌కు ఇస్తాం. వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలి. నా ఎదుట అసెంబ్లీలో 'అధ్యక్షా' అని సంబోధిస్తూ మాట్లాడటం ఇష్టం లేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు. బయట మీడియా ముందు మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. జగన్ తప్ప.. మిగతా 10 మంది ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, అసెంబ్లీకి రావడం లేదు" అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

### విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి:

# యోగి ఆదిత్యనాథ్

మొదటి పేజీ తరువాయి
ఉత్తరప్రదేశ్‌లోని అన్ని విద్యాసంస్థల్లో ఇకపై వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించారు. గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడం వల్ల విద్యార్థుల్లో చిన్నప్పటినుంచే దానిపై గౌరవం, దేశభక్తి ఏర్పడతాయన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7తో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రమని అన్నారు. ఈ శబ్దం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని.. భవిష్యత్తుకు సరికొత్త భరోసానిస్తుందని పేర్కొన్నారు.

## జీపీఎస్ స్పూఫింగ్ అనుమానాలు.. రంగంలోకి అజిత్ డోభాల్ ఆఫీస్!

మొదటి పేజీ తరువాయి
ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య కారణంగా గతవారం 800 విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దానికి రెండురోజుల ముందు జీపీఎస్ స్పూఫింగ్ జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కార్యాలయం దర్యాప్తు ప్రారంభించింది .
ఢిల్లీ ఐజీఐ ఎయిర్‌పోర్టు దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. ఇక్కడ నుంచి నిత్యం దాదాపు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ డేటాకు అనుసంధానంగా ఉండే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్ల విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికిముందు తమకు తప్పుడు నావిగేషన్ డేటా అందినట్లు కొందరు పైలట్లు వెల్లడించినట్లు తెలుస్తోంది. అది కూడా దేశ రాజధానికి 60 నాటికల్ మైళ్ల వ్యాసార్థంలో ఇలాంటి పరిస్థితి తలెత్తినట్లు పేర్కొన్నారు. ఇక ఎన్ఎస్ఏ కార్యాలయంలోని నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ .. జాతీయ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ అంశాలను సమన్వయపరుస్తుంది .

**షాంఘై-ఢిల్లీ విమాన సర్వీసు ప్రారంభం**

ప్రస్తుతం ఎన్‌సీఎస్‌సీకి నవీన్ కుమార్ సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ స్పూఫింగ్ జరిగిఉంటే.. ప్రస్తుత దర్యాప్తు ద్వారా దానికి గల కారణం, దానికి ఎంతవరకు అవకాశం ఉందనే అంశాలను పరిశీలించనున్నారు. అలాగే ఇటీవలి విమానాల అంతరాయం వెనక సాంకేతిక సమస్య, సైబర్ దాడి, అంతర్జాతీయ జోక్యం వంటి కారణాలు ఏమైనా ఉన్నాయా..? అని దర్యాప్తు చేయనున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ , ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ దర్యాప్తులో భాగమయ్యాయి.

**జీపీఎస్ స్పూఫింగ్ అంటే..?**

నావిగేషన్ వ్యవస్థను ప్రభావితం చేసి నకిలీ జీపీఎస్ ద్వారా విమానాలను దారి మళ్లించే ప్రక్రియను జీపీఎస్ సిగ్నల్ స్పూఫింగ్ గా వ్యవహరిస్తారు. నిజమైన శాటిలైట్ సిగ్నల్స్‌ను అడ్డుకొని ఆ స్థానంలో నకిలీ సంకేతాలను పంపి జీపీఎస్ రిసీవర్‌ను తప్పుదోవ పట్టిస్తాయి. ఫలితంగా.. ప్రస్తుతమున్న ప్రదేశం, సమయాన్ని తప్పుగా చూపించేలా చేస్తాయి. పౌర విమానాలే లక్ష్యంగా అంతర్జాతీయ రూట్‌లలో ఈ తరహాలో జరిగిన సైబర్ దాడులు తరచూ వెలుగుచూస్తున్నాయి.

## ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి
సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సంగీత దర్శకుడు కీరవాణితో అందెశ్రీ (పాతచిత్రం)
తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలింది: తెలంగాణ సీఎం రేవంత్
అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు.

**అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది: ఏపీ సీఎం చంద్రబాబు**

అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**స్పీకర్, మంత్రుల సంతాపం**

అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేసీఆర్, కేటీఆర్**

అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు.

**పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు**

అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## విశాఖ సదస్సులో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి: నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి
అమరావతి: తొలిసారి గెలిచిన కొంతమంది ఎమ్మెల్యేలకు మంచిచెడులు తెలియడం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ (%ఛీుతీుు నాశీనెవంష్ర%) అన్నారు. అవగాహనా రాహిత్యం, అనుభవలేమితో సమన్వయం ఉండట్లేదని వ్యాఖ్యానించారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పలువురు మంత్రులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు సీనియర్ ఎమ్మెల్యేలు, నేతలు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు? ఎలాంటి సమస్యలను అధిగమించి ఈ స్థాయికి వచ్చారనే విషయాలపై కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన అవసరమని చెప్పారు. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు వరుస విజయాలు కొనసాగించాలంటే లోటుపాట్లు సరిచేసుకోవాలన్నారు.
ఈనెల 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సును కలిసికట్టుగా విజయవంతం చేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి మంత్రీ తమ శాఖల పరిధి ఒప్పందాలకు సంబంధించి బాధ్యతతో వ్యవహరిద్దామని చెప్పారు. మంగళవారం నిర్వహించే ఎంఎస్ఎంఈ పార్కుల కార్యక్రమంలో మంత్రులంతా విధిగా పాల్గొనాలని సూచించారు. తమ జిల్లాల పరిధిలో సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని లోకేశ్ సూచించారు. 20లక్షల ఉద్యోగాల కల్పన హామీని త్వరగా నెరవేరుద్దామన్నారు.

# మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

జనసముద్రం న్యూస్ 10 నవంబర్

ఎల్కతుర్తి మండలం

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చదువుతున్న 83 మంది పదవ తరగతి విద్యార్థులకు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి పేరు నా ట్రస్ట్ ఏర్పాటు





సొంత డబ్బులతో ఈ సంవత్సరము పదివేల పరీక్ష ప్యాడ్లు కరీంనగర్,హనుమకొండ జిల్లాలో అన్ని ప్రభుత్వ సెక్టార్లలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం అభినంద నీయమని,విద్యార్థులు కూడా బాగా చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ 2011 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్లు అందిస్తున్నాను అని, ప్రభుత్వ సెక్టార్ లో చదివే పదవ తరగతి విద్యార్థులకు గణితము,సైన్స్ లలో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించే బహుమతులు ఇస్తున్నానని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇస్తున్నానని తెలియజేశారు అధ్యాపక బృందము మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు చేస్తున్నటువంటి సేవలు అమూల్యమని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ప్రేమతో....@MBBS

## ఆశయాన్ని సాధించి డాక్టర్ కాబోతున్నా
## తెల్లకోటు ధరించి దళితుల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పానా
## ములుగు జిల్లాకే వన్నె తెచ్చానా
## తాడ్వాయి కీ పేరు తెచ్చానా
## కాల్వపల్లి కీర్తి ని నిలబెట్టానా
## వివరాల్లోకి....
## కాల్వపల్లి యుద్ధమాల పురిటిగడ్డ
## ముద్దు బిడ్డా... MBBS చదువులకు ఆర్థిక కష్టాలు??

తాడ్వాయి మండల్ జనసముద్రం రిపోటర్

10.11.2025

పేదరికంలో లిపుట్టినా పెరిగిన.ఆమె పట్టుదలకు చదువు సెల్యూట్ కొట్టింది... పేదరికం ఎక్కిరించింది
అయినా పట్టువిడువని దళిత బిడ్డ



కన్నతల్లిదండ్రులు ఆశయం కోసం డాక్టర్ అవ్వాలనుకున్నా... మొదటి సారి MBBS సీట్ సాధించి... ఊరు కాల్వపల్లి సమ్మక్క-సారాలమ్మ తాడ్వాయి మండలం ములుగు జిల్లా కు చెందిన నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన పురుషోత్తం శ్రీజ తండ్రి పేరు. ధర్మయ్య అమ్మపేరు .పద్మ
కష్టాలతో చదువులమ్మకు ఉంటూ బాగా కష్ట పడి చదివి నిరుపేదలకు దృడంగా నిశ్చ యించుకున్నా.పేదరికంలో... ఉండడం తో ఆశలు ఆమె లో డాక్టర్ అవ్వాలనే ఆశ చదువాలనే
కసి సాధించి మొదటి రౌండ్ లోనే... సంగారెడ్డి నుండి వరంగల్ ప్రతిమ కాలేజీ లో %వీదీదీ% సీట్ సాధించాడు... ప్రైవేటు కళాశాలలోనూ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది... మన వంతు ఆర్థిక సహాయం కోసందళిత పెద్దలు ఉద్యోగులు దాతలారా... ఇప్పటివరకు మనం ఎంతో మంది పిల్లల చదువులకు సాయం చేశాము... ఈసారి తల్లిదండ్రులు ఆశయం కోసం డాక్టర్ సీట్ సాధించి ఎందరికో స్ఫూర్తినిచ్చిన పురుషోత్తం శ్రీజ MBBS చదువులకు కావాల్సిన పూర్తి ఆర్థిక సహాయాన్ని చేయగలరు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు యూత్ కలిసి శాల్వా తో సన్మాన చేశారు. Contact number 9392640812
దాతలు... మనసున్న మహారాజులు మీ యొక్క అమూల్యమైన సహాయాన్ని అందించాల్సిన ఫోన్ పే..గూగుల్ పే...paytm నెంబర్ 9392640812సహాయం అందక చదువులు చైతన్యం లేక దళిత సమాజం అంతం కాకూడదని నిధులు సేకరిస్తున్నాము...ప్రతి ఒక్కరం మానవత్వంతో స్పందిద్దాం.పురుషోత్తం శ్రీజ MBBS చదువులకు సాయం చేద్దాం.... 9392640812 ఇప్పటి వరకు సహాయం అందించిన దాతలందరికి ధన్యవాదములు మీరు కూడా సహాయం చెయ్యండి...msg Share చెయ్యండి ?? 1. గోపనబోయిన కొమరయ్య 5000 2. భూషబోయిన పుల్లయ్య 1000 3. ఆలం శ్రీను 500. 4.పురుషోత్తం నర్సయ్య 2000

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా

(నవంబర్.10)

జనసముద్రం న్యూస్ బీబీనగర్

మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్న శ్రీ వేణుగోపాల స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట.పున ప్రతిష్ట సహిత కుంభాభిషేక (కార్తీక మాసం) మహోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలో హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో బొక్క



జైపాల్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,చైర్మన్ కావడపు శివారెడ్డి,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,బీబీనగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్,గ్రామ శాఖ అధ్యక్షుడు దండెం వెంకటేష్, బిఆర్ఎస్ విజిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంగళ భాస్కర్ రెడ్డి,కందాడి భూపాల్ రెడ్డి,మూల స్వామిగౌడ్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్,ఆకుల సాయి,భాను,మునిగళ్ళ మధు,జక్కి నర్సింహ,భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ నుంచి మోదీ గిఫ్ట్

## ఎల్కతుర్తి మండలంలోని పదవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజు పూర్తి చెల్లింపు

జనసముద్రం న్యూస్ 10 నవంబర్

ఎల్కతుర్తి మండలం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరి పరీక్షా ఫీజును తన వేతన డబ్బుల నుంచే భరించడంతో విద్యార్థుల్లో ఆనందం నెలకొంది. సోమవారం రోజున ఎల్కతుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న విద్యార్థుల పరీక్షా



ఫీజు మొత్తాన్ని చెల్లించారు.ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి సంబంధిత మొత్తం చెక్కును అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూకరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరి పరీక్షా ఫీజును ఈ ఏడాది పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఆ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే లేఖలు పంపినట్లు పేర్కొన్నారు."ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చాలామంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు చెందుతారు. పరీక్షా ఫీజుల విషయంలో తల్లిదండ్రులు కష్టాలు పడకూడదనే సంకల్పంతో బండి సంజయ్ ముందుకు వచ్చారు" అని చెప్పారు.ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ"పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజును భరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గారికి ఎల్కతుర్తి మండల బీజేపీ తరపున ధన్యవాదాలు" తెలిపారు.

## వినియోగదారులకి మంచి నాణ్యమైన ఆహారం అందించాలి

## మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా

(నవంబర్.10)

జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎల్ బి సి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా షాప్ యాజమాన్యంకి శు




భాకాంక్షలు తెలుపుతూ వినియోగదారులకి మంచి నాణ్యమైన ఆహారం అందించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పడమటి సోమారం మాజీ సర్పంచ్ గణేష్ యాదవ్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,నాయకులు రామకృష్ణ యాదవ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# రేణికుంట లో బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్ ల పంపిణి

జనసముద్రం న్యూస్
కరీంనగర్ నవంబర్ 10




మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు,విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేసారు.రవాణా సౌకర్యాలు లేక పాఠశాల కు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్,వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

## సరైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు

జనసముద్రం న్యూస్ 10 నవంబర్ ఎల్కతుర్తి మండలం



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా 165 జాతీయ రహదారిపై సోమవారం నాడు ఎల్కతుర్తి పోలీసులు పై అధికారుల ఆదేశాల మేరకు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనదారులు, మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులపై చట్టప్రకారం చలానాలు విధించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలు వెంట ఉంచాలని పోలీసులు సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇంకా మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు మరియు బాధ్యతగల వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలని, ఇది చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం - ఎస్.ఐ. కట్కూరి శేఖర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 10




లోక్ అదాలత్ వేదిక ద్వారా వివాదాలను చట్టబద్ధంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కేశవపట్నం ఎస్.ఐ. కట్కూరి శేఖర్ రెడ్డి ప్రజలకు సూచించారు.నవంబర్ 15, 2025 న జరిగే లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులను ఇరువర్గాలు ఇష్టపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. చట్టపరమైన రీతిలో వివాదాలను పరిష్కరించడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యమని చెప్పారు."చిన్న చిన్న తగాదాలతో జీవితాలను చెడగొట్టుకోవడం కంటే రాజీ మార్గమే శాంతి, సమాధానాల దారి. ఒకే కుటుంబం, ఒకే గ్రామం లేదా పట్టణంలో నివసించే వారు కలిసిమెలిసి ఉండటం మంచిది. లోక్ అదాలత్ వేదిక మనకు శాంతి దారిలో నడిపించే సువర్ణావకాశం" అని ఎస్.ఐ. శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.
రాజీ మార్గమే నిజమైన రాజమార్గమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన తనుగుల ఉన్నత పాఠశాల, జమ్మికుంట మండల విద్యార్థి



జనసముద్రం న్యూస్ జమ్మికుంట నవంబర్ 10

జిల్లా విద్యాశాఖ మరియు టి స్యాట్ మరియు టి ఎస్ జి హెచ్ ఎం ఎ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలు గవర్నమెంట్ ఓల్డ్ హై స్కూల్ కరీంనగర్ నందు నిర్వహించగా అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనుగుల విద్యార్థి మాట్ల అన్వేష్ పదవ తరగతి- ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణమయి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అన్వేష్ ను అభినందించారు

# నేడు అందెశ్రీ అంతక్రియలకు హాజరుకానున్న సీఎం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.10)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-నేడు ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ అంత్యక్రియలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.నేడు ఘట్కేసర్ ఎన్ ఎఫ్ సి నగర్ లో అందెశ్రీ

# జన్నారం మండలం వ్యవసాయ ఇంచార్జి అధికారిగా జి అంజిత్ కుమార్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 10**





జన్నారం మండలం ఇంచార్జ్ వ్యవసాయ అధికారిగా దండేపల్లి మండల వ్యవసాయ అధికారి జి.అంజిత్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజు ఉదయం జన్నారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో ఎరువుల దుకాణాల యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సలహాలు, సూచనలు చేశారు. ఎరువుల దుకాణాలలో నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని, బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, అధిక ధరలకు విత్తనాలు అమ్మ వద్దని, ఈపాస్ మిషన్లో ఉన్న వివరాలతో గ్రౌండ్ లెవెల్ స్టాక్ వివరాలు సమానంగా ఉండాలని, లైసెన్సులు, బిల్ బుక్ ల పైన వ్యవసాయ అధికారి సంతకం తప్పనిసరిగా ఉండాలని, ప్రతి ఒక్కరి దగ్గర సీడ్ సేల్ సర్టిఫికెట్ ఉండాలని, అలాగే విత్తనాలను కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని అన్నారు. అనంతరం యూరియా కేటాయింపు గురించి చర్చించి, ఎరువుల దుకాణాల లైసెన్సులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు త్రిసంధ్య, దివ్య, సాయి, లవన్, అక్రమ్ తదితర ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి - హెచ్ఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9: జైపూర్**



సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ల్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం పట్ల హెచ్ఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ , తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నెల 7వ తేదీలోపు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని సింగరేణి చైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ , ఆదేశాలతో సర్కులర్ జారీ అయినప్పటికీ, సంబంధిత అధికారులు దానిని తుంగలో తొక్కుతున్నారని ఆయన విమర్శించారు. కాంట్రాక్ట్ ఇచ్చి, వారు సబ్ కాంట్రాక్టర్ల ద్వారా కమిషన్ల కోసమే వేతనాలు ఆలస్యంచేస్తున్నారని ఆరోపిస్తూ, కార్మికుల కష్టార్జిత వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, "కార్మికులు రోజువారీ కష్టపడి పనిచేస్తున్నారు. వారిని ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి, వేతనాల చెల్లింపులో పారదర్శకత పాటించాలి" అని అన్నారు.ఈ సందర్భంగా కార్మికులు నిరసనలో పాల్గొని తమ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...//**



అన్ని దానాల కన్న అన్నదానం మిన్న.
మధిర సేవా సమితి సెక్రటరీ, సీనియర్ పాత్రికేయులు మువ్వ రామకృష్ణ
ఆదరణ సేవా ఫౌండేషన్ లో మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మిట్టదొడ్ల నరసింహులు గారి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మిట్టదొడ్ల యాదగిరి,మిట్టదొడ్ల శివకృష్ణ గార్ల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు జరిగినది.ఈ సందర్భంగా మదిర సేవాసమితి ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రికేయులు మువ్వా రామకృష్ణ గారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అనే సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరు అనాధల పట్ల సేవా భావం కలిగి ఉండాలని తెలిపారు.అనాధలకు సేవలందించడంలో మధిర సేవా సమితి ఎప్పుడూముందుంటుందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు తమ కుటుంబాల్లో జరిగే కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలకు పేదలకు అన్నదానం నిర్వహించే సంస్థలకు ఇతోదికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్ల పోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, సామి నేని రామనాథం, వందనపుశ్రీనివాసరావు,దాచేపల్లిముత్యాలు,దొడ్డ శ్రీనివాసరావు,బత్తుల శ్రీనివాసరావు,గాలి ప్రసాద్,జల్లా రాధాకృష్ణమూర్తి, వట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో శ్రీ వట్టి కోట అల్వార్ స్వామి జయంతి సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లాస్థాయి పాటల పోటీలలో గోపన్న

## బోయిన వెంకటేశ్వర్లు గారికి ప్రథమ బహుమతి

**జనసముద్రం న్యూస్ నవంబర్ 11**

**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్**



నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి హుజూర్నగర్ సీనియర్ గాయకుడు గోపన బోయిన వెంకటేశ్వర్లు గారికి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో పాటల పోటీలు యూటీ ఎఫ్ భ్రీ భవన్ లో నిర్వహించారు అంబటి వెంకన్న గారు హాజరయ్యారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి పాటలు పోటీలలో హుజూర్నగర్ చెందిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన గోపన్న వెంకటేశ్వర్లు గారికి ప్రథమ బహుమతిని సాధించారు వీరికి పలు ప్రముఖులు అభినందించారు డి కామనబోయిన నాగరాజు దొంతగాని సత్యనారాయణ కుట్టు బాబు లాయర్ మోష ఆకుల రాము చప్పిడి బిక్షం అలవాల రవి జొన్నలగడ్డ గోవిందు అభినందించారు తదితరులు పాల్గొన్నారు

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి, మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ పి. చంద్రయ్య (రెవెన్యూ)

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9:**



నిరక్షరాస్యులను-అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం ఏర్పాటుచేసే ఉల్లాస్ కార్యక్రమం విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు, సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో ఐకేపీ, ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో, జిల్లా వయోజన విద్య శాఖ శాఖ ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల (ఉల్లాస్) పై భీమారం మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ నుండి ఇద్దరు వివో, ఓబి లు, ఒక వివో ఏ కు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, నిరక్షరాశులను-అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశమే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పిల చే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని సద్వినియం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, డిఆర్పి సుమన్, జేడీఎం రామచందర్, భీమారం మండల ఏపీఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్, మండల సమైక్య అధ్యక్షురాలు మారం సుజాత, సెక్రటరీ రాజేశ్వరి, సీసీలు ధర్మయ్య, ఆవిడపు రాజలక్ష్మి, అకౌంటెంట్ కెమెర మహేష్, ఆపరేటర్ సమత, సి అర్ పి లు, రజిత, స్వప్న పాల్గొన్నారు



# అందే శ్రీ కి ఘన నివాళులర్పించిన టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.10)**



జనసముద్రం న్యూస్ భువనగిరి:- తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ కవిగా పేరుగాంచిన రచయిత అందే శ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటన్నారు.సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాసిన కవితలు,పాటలు తెలంగాణ భాష,సంస్కృతులకు అద్దం పట్టాయి.నిత్య జీవితంలోని కష్టాలను,ప్రకృతి అందాలు,మానవ సంబంధాలను ఆయన కవిత్వం కళ్ళకు కట్టినట్లు చూపింది."జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" పాట తెలంగాణ ప్రజల గుండె చప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర చిరస్మరణీయము.ఆయన మరణం తీరని లోటు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడినీ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి పసియుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మరియు పాండు పాల్గొన్నారు.

# మహాకవి అందెశ్రీ మరణానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం

**జనసముద్రం న్యూస్ నవంబర్: 10 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళులర్పించింది ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ తన మాటలు పాటలు కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడు అందెశ్రీ ఆయన సేవలు కవిత్వం తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువదు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జె గోపికృష్ణ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్ ఉప్పు వరుణ్ కే చిన్నకృష్ణ అడపాల పార్వతి మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్ న్యాయవాదులు వారిని కొనియాడారు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణగేయ గళం, కవి రచయిత అందెశ్రీ కి జన్నార పట్టణ వాసుల కన్నీటి నివాళ్ళు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 10**



తెలంగాణ ఆత్మ అక్షరమై నిలిచింది!
అందెశ్రీ ఆలోచనలకు జన్నారం కన్నీటి నివాళి
ప్రజాకవి మరణం: 'ఆ హృదయాన్ని కదిలించే గొంతు మూగబోయింది' - మండల నాయకులు
జన్నారం,ప్రజాకవి డా. అందెశ్రీ అస్తమయం పట్ల జన్నారం మండల నాయకులు, యువత, సామాజికవేత్తలు గుండె తరిగిపోయేలా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మరణాన్ని "సాహితీ ప్రపంచంలో పూడ్చలేని శూన్యంగా వారు అభివర్ణించారు.మండల నాయకులు మాట్లాడుతూ, "అందెశ్రీ కేవలం కవి కాదు, తెలంగాణ ఆత్మకు ప్రతిబింబం. ఆయన ప్రతి పదం ప్రజల పోరాటాల ఆకాంక్షే. 'జయ జయహే తెలంగాణ' అంటూ మన జాతికి గీతాన్నిచ్చిన ఆ హృదయాన్ని కదిలించే గొంతు మూగబోయింది" అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.శ్రద్ధాంజలి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బొట్ల భాగ్య రావుతో సహా దుర్గం అమృత రావు, రత్నం లచ్చన్న, బంటు వెంకన్న, యాతం నాగేష్, రాథోడ్ ప్రకాష్, ముల్కల ప్రభాకర్, దుర్గం నందయ్య, మొగల అజయ్, బొట్ల సంజీవ్, బత్తుల ప్రకాష్, కొప్పుల రామ్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా అందెశ్రీకి నివాళులర్పించి, ఆయన సాహిత్యం యుగయుగాల పాటు ప్రజలను ఉత్తేజపరుస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన గోరి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.10)**



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలోని శ్రీ అక్కన్న మాదన్న దేవాలయంలో శ్రీ అమ్మవారి పునర్ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి



ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండెం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గండ్ల రమేష్, నాయకులు కందాడి భూపాల్ రెడ్డి,కందాడి వెంకట్రామిరెడ్డి,ఎలిమినేటి స్వామి రెడ్డి,చెవుల పద్మారెడ్డి,వెంగల భూపాలరెడ్డి,దండెం జంగీర్,బదినీ ఆంజనేయులు,మునిగాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అండర్-17 రాష్ట్రస్థాయి కబడ్డీ విజేతలుగా ఖమ్మం, హైదరాబాద్ టీంలు.

పినపాక, నవంబర్ 10, జనసముద్రం న్యూస్.

**బాలికల విభాగంలో ఖమ్మం,బాలుర జట్టు విజేతలుగా హైదరాబాద్. ముఖ్యఅతిథిగా హాజరై షీల్డ్ అందజేసిన ఎమ్మెల్యే పాయం, ఐటీడీఏ పీవో రాహుల్.**

ఏడుళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరిగిన





అండర్-17 రాష్ట్రస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. బాలికలు విభాగంలో ఖమ్మం జట్టు, బాలుర విభాగాల్లో హైదరాబాద్ జట్లు విజేతలుగా నిలిచాయి. చివరి రోజున ఫైనల్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. బాలికల విభాగంలో నల్గొండ, ఖమ్మం జిల్లాల క్రీడాకారులు పోటీపడ్డారు. చివరకు ఖమ్మం జిల్లా విన్నర్‌గా, నల్లగొండ జిల్లా క్రీడాకారులు రన్నర్‌గా నిలిచారు. బాలుర విభాగంలో ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలు తలపడ్డాయి. హైదరాబాద్ జిల్లా విన్నర్‌గా, ఖమ్మం రన్నర్‌గా నిలిచాయి.ముందుగా ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ , డీఎఫ్ఓ కోటేశ్వరరావు , ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మించండి,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన భీమారం బిజెపి నాయకులు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 9:



చెన్నూరు-మంచిర్యాల ప్రధాన రహదారిలో భీమారం మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణిలో భీమారం మండల బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు, బిజెపి నాయకులు మాట్లాడుతూ 2016 సంవత్సరంలో భీమారం మండల కేంద్రంగా ఏర్పాటు అయిందని సుమారుగా 15 గ్రామాల ప్రజలు భీమారం నుండి ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు సాగిస్తున్నారని, మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాబట్టి అధికారులు వెంటనే స్పందించి సులాబ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోర్లకుంట శంకర్, మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్, వేల్పుల సతీష్, సెగ్గ మల్లేష్ పాల్గొన్నారు

# సమీకృత కూరగాయల మార్కెట్ నందు నాన్ వెజ్ షాపులను ప్రారంభించిన మిరియాల వెంకటరమణ

జన సముద్రం న్యూస్ ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

ఈరోజు మధిర పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నందు నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ (చికెన్, మటన్) షాపులను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటి బండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఎంతోకాలంగా రోడ్ల పక్కన నాన్,వెజ్ షాపులు పెట్టుకుని ఇబ్బంది పడుతున్న వారికి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రత్యేక చొరవ చూపి







సమీకృత కూరగాయలు మార్కెట్ నందు శాశ్వతంగా నాన్ వెజ్ మార్కెట్ కోసం షాపులు ఏర్పాటు చేయించారు. షాపుల యజమానులు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న మాకు మల్లు భట్టి విక్రమార్క గారు శాశ్వత పరిష్కారం చూపారని ఆనందం వ్యక్త పరుస్తూ మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ షన్ను, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ మొదలగు వారు పాల్గొన్నారు

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ముల్లి పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.10)

జనసముద్రం న్యూస్ చర్లపల్లి లో శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో చర్లపల్లి నాయకులు గట్టయ్య,ఆలయ కమిటీ సభ్యులు,వివిధ హొదాలో ఉన్న నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య

జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 10)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పెట్రోల్ పోసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది మండల కేంద్రానికి చెందిన మచ్చ జలంధర్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మచ్చ జలంధర్ ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది పెట్రోల్ పోసుకున్న కారణంగా జలంధర్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు మృతుడు మచ్చ జలంధర్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు మృతుడి కుటుంబ సభ్యులను స్థానికులను విచారిస్తున్నారు ఈ దుర్ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.




# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం ... టౌన్ సిఐ కట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 10

మానుకోట జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ సిఐ కట్ల మహేందర్ రెడ్డి

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విద్యార్థులు సెల్ ఫోన్ కారణంగా చదువులకు దూరం అవుతున్నారని ఈ పోటీ ప్రపంచంలో చదువులపై ఉన్న శ్రద్ధ క్రీడలపై లేదని దానివలన విద్యార్థులు మానసిక ఎదుగుదలను కోల్పోతున్నారని అన్నారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్మ జిల్లా అధ్యక్షులు చిర్రా ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ఎంతో



ఉత్తేజాన్నిచ్చాయని విద్యార్థుల యొక్క సంబంధాలు మెరుగుపడ్డాయని వారి కి క్రీడా స్ఫూర్తిని కల్పించగలిగామని అన్నారు ఈ క్రీడలు ప్రతి సంవత్సరం ఈ విధంగానే నిర్వహిస్తామని పాఠశాలల మీద ఉన్న అపోహలు తొలగించడం కోసం ఈ క్రీడలు మాకు ఎంతో దోహదపడ్డాయని అన్నారు ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై దీపికా రెడ్డి , ట్రస్మ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ జయప్రకాష్ తస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారావు తస్మా జిల్లా ట్రెజరర్ నరేష్ రెడ్డి ట్రస్మా ఆర్గనైజర్ సెక్రటరీ తాళ్లపల్లి రమేష్ గౌడ్ తస్మా జిల్లా మాజీ అధ్యక్షులు పరమాత్మ చారి జిల్లా క్రీడాకారుడు మేక దామోదర్ రెడ్డి స్పోర్ట్స్ కన్వీనర్స్ గండి వెంకన్న అల్వాల కార్తీక్ తస్మా జిల్లా వైస్ ప్రెసిడెంట్ సురేష్ మరియు ట్రస్మా మహబూబాద్ మండల అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ భూపాల్ రెడ్డి మల్లారెడ్డి రామకృష్ణ మైఖేల్ యాకేష్ మరియు వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.10)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్తురమే పరిష్కారం చూపారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థ



అదనపు కలెక్టర్ భాస్కరరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 50 ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

# బాల్య వివాహాల చట్టం పై అవగాహనా కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 10

మహబూబాబాద్ జిల్లా, చిన్నగూడూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం"జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో" బాల్య వివాహాల చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ మహేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడము వల్ల జరిగే అనర్థాల




గురించి వివరించారు . పిల్లల అక్రమ రవాణా గురించి తెలియ చేయడం అయినది మరియు హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి చెప్పడము అయినది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లలిత సీనియర్ జర్నలిస్ట్,జంపాల,చక్రధర్,చిన్నగూడూరు పోలీస్ అధికారులు, శ్రీనివాస్ ,సందీప్,శ్రీకాంత్,నాగమల్లు,చైల్డ్ లైన్ అనిల్ ,( షేర్ ఎన్జీవో) కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, (జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ ఫౌండేషన్) (జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ ఫౌండేషన్) నుండి,చిత్తారి,సోమన్న, అరుణ సంధ్యరాణి

మహిళా సాధికారత సిబ్బంది మరియు ఇతర ఉపాధ్యాయునులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాకవి, రచయిత డా. అందెశ్రీ జోహార్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలంటూ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 10

ప్రజా కవి, రచయిత డా. అందెశ్రీ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తన అక్షరాలతో, పాటలతో కోట్ల మంది తెలంగాణ ప్రజల హృదయాలను తాకిన ప్రజా కవి డా. అందెశ్రీ .ఆయన రచించిన వేలాది కవితలు, పాటలు తెలంగాణ భాష, సంస్కృతులకు అద్దం పట్టాయి. నిత్య జీవితంలోని కష్టాలను, ప్రకృతి అందాలు, మానవ సంబంధాలను ఆయన కవిత్వం పట్టి చూపింది. ఆయన



నవలలు మరియు గేయాలు తెలంగాణ పల్లె జీవితాన్ని, ఆకాంక్షలను బలంగా ప్రతిబింబించాయి. " జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం" గీతం తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా మారింది. ఇది కేవలం ఒక పాట కాదు, దశాబ్దాల ఉద్యమ పతాక చిహ్నం. రాష్ట్ర ఆవిర్భావంలో ఆయన కలం పాత్ర చిరస్మరణీయమైంది. ఈ పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా ఎంపిక కావడం ఆయన సాహిత్యానికి దక్కిన గొప్ప గౌరవం. ఆయన మన మధ్య లేకపోయిన అందెశ్రీ పాటలు మాత్రం శాశ్వతంగా ఉంటాయి. ఆయన మరణం తీరని లోటు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడికి ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను

# పంచాయతీరాజ్ అధికారుల అద్భుత పనితీరు, విద్యుత్ స్తంభాల మధ్యలోకి రోడ్డు వచ్చిందా, రోడ్డు మధ్యలోకి విద్యుత్ స్తంభాలు వచ్చాయా, ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నపౌనూర్ గ్రామస్తులు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ నవంబర్ 9:

జైపూర్ మండలం పౌనూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో అద్భుత దృశ్యం కనబడుతుంది, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారుల అద్భుతమైన పనితీరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, సిసి రోడ్ నిర్మించే సమయంలో విద్యుత్



స్తంభాలను పక్కకు జరపాల్సిన అధికారులు జరుపుకుండా, రోడ్డు నిర్మించే సమయంలో రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను తొలగించకుండా పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యం రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికుల కు ప్రాణ సంకటంగా మారింది, కాబట్టి వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

# రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నాం!!

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్....

మధిర వ్యవసాయ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి ఆదేశాలతో

మార్కెట్ యార్డ్ పరిధిలో మూడు మండలాల్లో 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు



కావలసిన సామాగ్రి ప్యాడి క్లీనర్,పట్టాలు, కాటాలు,మ్యాయచర్ (తేమశాతం) మెషిన్ లు పి ఎ సి ఎస్ సీఈఓ లకు,డ్వాక్రా సంఘాలకు చైర్మన్ నరసింహారావు మరియు సెక్రటరీ చంద్రశేఖర్ అందజేశారు ...

# కుల ధ్రువీకరణ పత్రం అందించడంలో రెవిన్యూ జాప్యం ఎందుకో..?

**ధరణి ఆపరేటర్ చరవాణితో మూవీతో కాలక్షేపం..**
**అప్లికేషన్ పేపర్లు సైతం గల్లంతు..**
**తైలం అందితేనే సర్టిఫికెట్ల తాళం ఓపెన్..**
**పైరవీలు చేసిన స్థానికేతరులకు ఇప్పటికే పలువురికి సర్టిఫికెట్ల మంజూరు..**
**ఇచ్చింది వాస్తవమే ఐతే ఏంటి అంటూ తహసీల్దార్ గరం గరం..**

జగిత్యాల నవంబర్ 10 జన సముద్రం జిల్లా ప్రతినిధి

దేవుడు వరం ఇచ్చిన పూజారి కనికరించడం లేదు అనే సామెతకు నిలువెత్తు నిదర్శనం ఉంది ఆ అధికారి పనితీరు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ల కోసం ప్రజలు అర్జీ పెట్టుకొని చెప్పులు అరిగేల తిరిగిన ప్రయోజనం మాత్రం శూన్యంగానే



మారింది. సంబంధిత అధికారి ఆర్ ఐ ఇచ్చిన దరఖాస్తులు దర్యాప్తు చేసి సంతకాలు పెట్టిన తహసీల్దార్ నిర్లక్ష్యం వాళ్ళ నిరుపేదలకు సేవలు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి పనికి తైలం అందితేనే సర్టిఫికెట్ల తాళం ఓపెన్ చేస్తామంటూ సిబ్బంది తమ చేతివటం చూపిస్తున్నారని ఆరోపించారు. సర్టిఫికెట్లకై భూమి సంబంధిత సమస్యలతో వచ్చిన ప్రజలకు ధరణి ఆపరేటర్ చరవాణితో మూవీతో కాలక్షేపంచేస్తూ దర్శనం ఇవ్వడం దీనికి నిదర్శనమని అనుకుంటున్నారు.అర్జీలు పెట్టి రోజులు గడిచిన ఎన్ని సార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం లేకపోగా పైరవీలు చేసిన స్థానికేతరులకు ఇప్పటికే పలువురికి సర్టిఫికెట్ల మంజూరు చేశారని కనీసం ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని




పేర్కొన్నారు.తహసీల్దార్ నిర్లక్ష్యం వాళ్ళ సిబ్బంది చేతివటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చివరికి తిరిగి తిరిగి అలసిన ప్రజలు కనీసం మా అప్లికేషన్ లు మాకు ఇవ్వండి అంటూ అడిగిన పేపర్లు సైతం గల్లంతు అయ్యాయని సమాధానం ఇచ్చారని వాపోయారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని నిరుపేదలకు సక్రమంగా అందావలసిన సర్టిఫికెట్లు ఇప్పించాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే స్థానికేతరులకు ఫిరవిలతో సర్టిఫికెట్లు అందించడం పట్ల నేటి సాక్షి ప్రతినిధి వివరణ కోరగా సర్టిఫికెట్ ఇచ్చింది వాస్తవమేనని ఐతే ఏంటి మీరు ఎవ్వరు అడగడానికి అంటూ దురుసుగా మాట్లాడటం విశేషం.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి,

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 10

మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లాలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చి సమస్యలు, వినతులు, పరిష్కారం నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రజల సమస్యలను విని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు, కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి పరిష్కార మార్గం దిశగా సూచనలు సలహాలు దరఖాస్తుదారులకు అందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు,మహబూబాబాద్ పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన గుర్రం కృష్ణవేణి తను దివ్యాంగురాలని నిరుద్యోగంతోఆర్థికంగా ఆదుకోవాలని తను ఏఎన్ఎం



కోర్సు పూర్తి చేసి ఉన్నామని ఏదైనా ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు,దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన కొత్తపల్లి మల్లమ్మ, తన భూ సమస్య పరిష్కరించాలని దరఖాస్తు చేశారు, మరిపెడ మండలం బృహన్పూర్ గ్రామానికి చెందిన కోట దామోదర్ రెడ్డి, పంట రుణాన్ని మాఫీ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు, పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన ఉమేష్ రెడ్డి తన గ్రామంలో అర్హత లేకున్నా కొంతమంది పెన్షన్లు తీసుకుంటున్నారని అట్టి వాటిని అరికట్టాలని దరఖాస్తు చేశారు,ఇలా తదితర సమస్యలపై ఈ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు, మొత్తం దరఖాస్తులు (84 )వచ్చాయని వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందన్నారు,



ఈ ప్రజా వాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వ్యవసాయ శాఖ అధికారులు విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని సబిత, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, మెప్మా పిడి విజయ, ఎంప్లాయిమెంట్ అధికారిని రజిత, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, వివిధ మండలాల డిప్యూటీ తాసిల్దారులు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

# అందెశ్రీ ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

బోనగిరి పట్టణం ప్రిన్స్ చౌరస్తా నందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో అందెశ్రీ గారికి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమం నందు మాట్లాడుతూ అందే శ్రీ చరిత్ర తెలంగాణ రాష్ట్రం మరువలేని ఆయన యొక్క పోరాట ప్రతిమ అంకుటిత అన్యాయమవుతున్న తెలంగాణ రాష్ట్రంపై విప్లవాత్మకమైన పాటలతో చైతన్యం చేసి కాకతీయ యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీ ఉవ్వెత్తున విప్లవ జ్వాలలు ఆయన గానంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చేసిన సేవ మరువలేనిది వచ్చిన తెలంగాణ తెలంగాణ బతుకులు మారుతాయని 1200 మంది బలి దానాలపై కొంతమంది నిరంకుశ పాలనతో మళ్లీ తెలంగాణ ఆగమవుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక రకాల విమర్శలు ఆయన పాటలతో చైతన్యపరిచాడు ఆయన స్ఫూర్తి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు మరువలేనిది జయ జయహెూ తెలంగాణ అనే గానాన్ని



రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి గౌరవించి తెలంగాణ రాష్ట్ర గీతంగా ఏర్పాటు చేశాడు ఎప్పటికీ మరువలేరు ఆయన జీవితం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంకితం ఆశయాలకు ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా భావించాలి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



తెలియజేస్తూ ఈ కార్యక్రమం నందు జిల్లా గ్రంథాల చైర్మన్ అవేష్ చిస్తి మాజీ మున్సిపల్ బర్రెజహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్ డిసిసి ప్రధాన కార్యదర్శి మదర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ ఇరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుతున్న రేవంత్ ప్రభుత్వం

**జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులకు అస్వస్థత**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన**

జనసముద్రం న్యూస్ జమ్మికుంట, నవంబర్ 10

రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘటనలతో పేద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా,రేవంత్ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉంది.జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్ఘటనపై కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది విద్యార్థులు అస్వస్థతకు గురవగా,కొంతమంది నిరపరాధ చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాద వాస్తవం. విద్యాశాఖను తన




వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి "నిమ్మకు నీరు ఎత్తినట్టుగా" వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ పాఠశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోవడం,పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.ఇటీవల రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే మరో విషాదం జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే రేవంత్ రెడ్డి తన వైఫల్యానికి నైతిక బాధ్యత వహించి తక్షణమే గురుకుల పాఠశాలలను అందుకోవాలని అని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సురక్షిత భోజన వసతి,వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.పేద పిల్లల భవిష్యత్తు అంధకారంలో మునిగిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని,లేకపోతే ప్రజలిచ్చే తీర్పుకు ప్రభుత్వం శిరిసావహించాలని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

# హై కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, నవంబర్ 10 ,

ఈ నెల 12, 13 తేదీలలో మధిర టివిఎం పాఠశాలలో జరగనున్న ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడా పోటీలకు సంబంధించిన వాలీబాల్ పోల్స్, వాలీబాల్స్‌తో పాటు విజేతలకు మెమెంటో ల ను స్థానిక హై కేర్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు సోమవారం నిర్వాహకులకు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుండి అండర్-14, అండర్-17 బాల, బాలికల విభాగాల్లో సుమారు 800 మంది విద్యార్థులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. హై కేర్ హాస్పిటల్స్ క్రీడాభివృద్ధికి చేసిన సహకారాని కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సి.హెచ్. శ్రీహరి, మధిర మండల వ్యాయామ ఉపాధ్యాయులు వై. చిన్ని, జి. నరసింహారావు, బి. చైతన్య, అలాగే డాక్టర్ వై. కోటారెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.10)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో 100 ఫీట్ల రోడ్డు పనులు ఆగిపోవడంతో హెచ్ఆర్డిసి అధికారులతో వాళ్ళతో చర్చించిన ఘట్కేసర్ మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో రోడ్డు కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అదేవిధంగా పలు చోట్ల మంచి నేటి పైప్ పైనే ఉండగా వాటికీ మన మున్సిపల్ కార్యాలయం నుండి ఇస్టిమేషన్ ఇవ్వాల్సింది ఇంకా రాకపోవడంతో పని ఆగిపోయింది అని తెలుపుతూ.. మరో వారం రోజులోగా ఇస్టిమేషన్ వస్తుంది అని దానితో పాటు పనులు కూడా వేగవంతం చేసి రోడ్డు కు అడ్డుగా ఉన్న ట్రాన్సఫర్ కూడా తీసి వేరే చోట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డిసి డిఈ,ఏఈ, హెచ్ఆర్డిసి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడల్లో ముదిగొండ విద్యార్థుల ప్రతిభ




జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టటర్ టి.రాములు.

ఈ నెల 6 నుండి 8 వరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడలోజరిగిన 11వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ స్థాయి ఆటలు పోటీలలో మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు.

ఈ సందర్భంగా సోమవారం గురుకులంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.టి.రాములు అధ్యాపక ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు.

**బహుమతులు సాధించిన క్రీడల వివరాలు**

కబడ్డీ అండర్ 19 విభాగంలో మొదటి స్థానం, అండర్17 విభాగంలో రెండవ స్థానం, ఫుట్ బాల్ అండర్ 17 విభాగంలో మొదటి స్థానం, అథ్లెటిక్స్ విభాగం లో రెండవ స్థానం, క్యారమ్స్ లో మొదటిస్థానం లో నిలిచారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సతీష్, ఎస్ కె మౌలాలి సీనియర్ అధ్యాపక ఉపాధ్యాయులు లింగాల నరేష్, రామయ్య,సుధాకర్, రామా చారి,అంజయ్య, బుచ్చయ్య,రేణుక, శ్యామ్సన్,కృష్ణమూర్తి,రామకృష్ణ, మహేష్,శరత్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసరపల్లి పుణ్యక్షేత్రంలో అన్నప్రాసన ప్రారంభం: రెవ.ఫాదర్ కిషోర్ చేతుల మీదుగా తొలి కార్యక్రమం






**కేసరపల్లి, నవంబర్ 10 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో పునీత అంతోని వారి పుణ్యక్షేత్రం అన్నప్రాసన కార్యక్రమాన్ని కేసరపల్లి విచారణ కర్తలు రెవ.ఫాదర్ నూతలపాటి కిషోర్ ప్రారంభించారు.నేటి నుండి అంతోని వారి పుణ్యక్షేత్రం లో అన్నప్రాసన,పేరు పెట్టటం,మొక్కు బడులు ఉంటే పుణ్యక్షేత్రంలో వచ్చి ప్రార్థనలో, మొక్కుబడిలు చెల్లించుకోవచ్చని తెలియజేశారు. అన్నప్రాసన కార్యక్రమం భాగంగా గుడివాడ వాస్తవ్యులు బత్తుల అజయ్ దంపతులు వారి బిడ్డలకు అన్నప్రాసన అంతోని వారి పుణ్యక్షేత్రంలో జరిగింది. పుణ్యక్షేత్ర అభివృద్ధిలో భాగంగా పునీత అంతోని వారి పేరట జరుగు మంగళవారోత్సవాల మూడవ నవదిన ప్రార్థనకు వత్సవాయి విచారణ కర్తలు రెవ.ఫాదర్ కె.జోజి బాబు దివ్యబలిపూజ సమర్పించబడును. ఈ దివ్యబలిపూజలో అనారోగ్యంతో ఉన్న వారి కోసం స్వస్థత ప్రార్థన జరుగునని రెవ.ఫాదర్ నూతలపాటి కిషోర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, యువతీ, యువకులు పాల్గొన్నారు

## నవంబర్ 17 న ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ను జయప్రదం చేయండి ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంగి నరసింగరావు మాదిగ



**గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ జన సముద్రం ప్రతినిధి సురేష్**

సుప్రీంకోర్టు సీజే బి ఆర్ గవాయ్ మీద జరిగిన దాడిని ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగ మీద జరిగిన దాడిగా గుర్తించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణాజిల్లా ఇంచార్జ్ జలదంగి జలదంకి నరసింగరావు మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 17న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన జయప్రదం చేయుట కొరకు గన్నవరం టౌన్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తి పైనే దాడి జరిగితే ఇప్పటివరకు దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకపోవడం చాలా బాధాకరమని దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి సుమోటోగా కేసును నమోదు చేయాలని చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో దళితులు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద వేణు మాదిగ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి కోట కృష్ణమోహన్ మాదిగ విజయవాడ రూరల్ మండలం ఇంచార్జ్ కొక్కిలిగడ్డ కమల రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కోంద్రు దాసు మాదిగ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బొకినేల కిరణ్ చోడవరపు వెంకటేశ్వరరావు వేల్పుల గోపి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గంగ పేరూరు ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 10:**

ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఒంటిమిట్ట మండల సిపిఎం కార్యదర్శి కోనేటి నరసయ్య సోమవారం ఎంపీడీవో సుజాతమ్మ వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగ పేరు ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. కిలోమీటర్ దూరం వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎస్సీ కాలనీ ప్రజలకు వస్తుందన్నారు. కూలి చేసుకునే ప్రజలు తాగునీటి కోసం అష్ట కష్టాలు పడి తాగునీటి తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంద అన్నారు. ఇప్పటికైనా గంగ పేరు ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామయ్య గంగ పేరూరు ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో 26వ రోజు సత్తి వీరరాఘవరెడ్డి శ్రీమతి గంగారత్నం దంపతులు చేతులమీదుగా స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:10**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.26వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా సత్తి వీరరాఘవరెడ్డి శ్రీమతి గంగారత్నం దంపతులు వారి కుమారుడు సత్తి సత్యనారాయణరెడ్డి (బరంపురం)శ్రీమతి లక్ష్మీ దంపతులు వారి కుమార్తెలు 1.కుమారి శ్రావ్య, 2.గంగా హేమలత, మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

## ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక




**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జీలుగుమిల్లి: న్యూస్ 10**

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా ఖమ్మం,సత్తుపల్లి,హైదరాబాద్,కి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిని ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

సోమవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఇటీవలి కాలంలో కొంతమంది అక్రమదారులు తన పేరును ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సమాచారం అందిందని పేర్కొన్నారు.

ఇలాంటి వారు వెంటనే తగిన చర్యలకు గురవుతారని హెచ్చరించారు.

తాను పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడినా వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇసుక మాఫియాపై ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారంతో రహదారుల విస్తరణ : యార్లగడ్డ

- ఐటీ కి చిరునామా గా విశాఖ
- లోకేష్ కృషి తో రాష్ట్రానికి పెట్టుబడులు





**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

వివిధ గ్రామాల్లో కుచించుకుపోయిన ప్రధాన రహదారులను గ్రామస్తుల సహకారంతో, వారి ఆమోదం మేరకు విస్తరిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పిఎసిఎస్ లో రూ. 1.10 కోట్ల ఖర్చుతో చేపట్టిన కళ్యాణమండపం నిర్మాణానికి సోమవారం ఉదయం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి యార్లగడ్డ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నున్న గ్రామంలోని ప్రధాన రహదారులు విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామస్తుల సహకారంతో ఈ గ్రామంలోని ప్రధాన రహదారులను 100 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ మండపాన్ని ఏసీ కళ్యాణమండపంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఈ గ్రామంలో 2024 ఎన్నికల్లో తొలిసారి టిడిపి కి 1500 ఓట్లు మెజార్టీ వచ్చిందని ఇంతటి మెజార్టీ ఇచ్చిన గ్రామస్తులకు

ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని పిఎసిఎస్ లను ప్రత్యేక దృష్టితో చూసి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని నెట్టెం రఘురాం కు విజ్ఞప్తి చేశారు. గన్నవరంలో ట్రామా కేంద్రం ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథార్టీకి ఇప్పటికే ప్రతిపాదన పంపించినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రెవిన్యూ రికార్డులు భారీ స్థాయిలో టాంపరింగ్ గురైనందున పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలోని 4 మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని మంత్రులకువిజ్ఞప్తి చేసినట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి చేయంగా ముందుకు సాగుతున్నట్టు ఎమ్మెల్యే వెంకట్రావు తేల్చి చెప్పారు.

**ఐటీ కి చిరునామాగా విశాఖ :**

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం ఐటీ కి చిరునామాగా మారనుందని ఎమ్మెల్యే వెంకట్రావు నమ్మకాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డాటా కేంద్రం ఏర్పాటు అయిన తర్వాత మరెన్నో డేటా సెంటర్లు ఏర్పాటు అవుతాయని తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ ధీమా వ్యక్తం చేశారు. పెట్టుబడులు రావాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండటంతోపాటు, ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉండాలని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో కోడిగుడ్లు పిల్లలు అంటూ ఐటీ మంత్రి కాలక్షేపం చేయగా, ప్రస్తుత ఐటి మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించెందుకు, ఇతోధికంగా కృషి చేస్తున్నారని, లోకేష్ కృషి వల్ల రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఐటీ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని యార్లగడ్డ వివరించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమైనప్పటికీ హుందాతనం ఉండాలన్నారు. ఈ సందర్భంగా రూ.39.46 లక్షలు డివిడెంట్ల రూపంలో సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ కలకోటి శ్రీనివాసరెడ్డి టిడిపి నాయకులు గోడళ్ల చిన్న రామారావు, పామర్తి శ్రీనివాస్, గంప శ్రీనివాస్, మాధు శివరాం ప్రసాద్, గుజ్జర్లపూడి బాబురావు, కోటిరెడ్డి, సుదీప్ రెడ్డి, మేడేపల్లి రమ, శ్రీనాథ్, అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా అంబేద్కర్ గారంటే సిఎమ్ చంద్ర బాబుకు ఎందుకు అంత కక్ష గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం నియోజవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**

దళితులంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నుండి కక్షగా వ్యక్తం చేస్తున్నా విషయం రాష్ట్రం లోనిప్రజలకుతెలుసు.

ప్రధానంగావిజయవాడ స్మృతివనం లోని డా అంబేద్కర్‌విగ్రహం యడల బట్ట బయిల్ అయిందని ఎందుకు అంత కక్ష అని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ప్రశ్నించారు.ఇప్పటికైనా ఆ పార్టీ నమ్మిఉంటున్నా దళితులను ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ఆమే మాట్లాడుతూ అత్యంత వైభవంగా విజయవాడ బందరు రోడ్డులో డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని, ఆయన చరిత్రను తెలియజేసే స్మృతివనాన్ని వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారు దీనిని రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలు, దేశంలోని ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు అభినందించాయి. కానీ రోజూ దీని ముందునుంచి వెళ్తూ వస్తూ ఈ నిర్మాణాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి చూసి ఓర్వలేక తన చేతిలో అధికారం ఉందని ఆ శ్రుతివనం పాడుబడేవిధంగా చేస్తున్నారని ఆమే ఆందోళన వ్యక్తం చేశారు.

చంద్రబాబు ఆ విగ్రహాన్ని చూసి ఏడవడం తప్ప ఈ ప్రాంగణాన్ని చక్కగా నిర్వహించాలనే ఆలోచనే చంద్రబాబుకు లేదు అనేది చంద్రబాబుని నమ్మే ప్రజలు గుర్తించాలని ఆమే అన్నారు.కనీస నిర్వహణ కరువైన ఈ ప్రాంగణాన్ని మా వైయస్ఆర్ కాంగ్రెస్ నేతలు పూనుకుని శుభ్రం చేస్తున్నారు అని అన్నారు దీనితో అయినా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి అనుకుంటున్నాను అన్నారు.దళితులంటే కక్ష అనటానికి గతంలో ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని చంద్రబాబు తన నోటితో తనే అన్నాడు.అందుకే నేడు అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పట్ల నిర్లక్ష్యం చూపుతున్నాడు.

చంద్రబాబుకు కుల వివక్ష ఉంది అనడానికి ఇదే నిదర్శనం.దేశంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించిన భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్. దేశంలోనే తలమానికంగా అంబేద్కర్ స్మృతివనాన్ని జగన్ మోహన్ రెడ్డి నిర్మించారని చంద్రబాబుకు దుర్బుద్ధి. జగన్ మంచి పేరు వస్తుందని రెండవది శ్రుతివనం నిరంతరం ప్రజలు సందర్శిస్తే దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, ఓ సి లలోని పేదలు ప్రధానంగా మహిళలు అందరూ వాస్తవాన్ని తెలుసుకొని చంద్రబాబుకు వ్యతిరేకంగా వెళతారని కుట్ర చేసినట్లుగా ప్రజలు భావిస్తున్నారని ఆమె విమర్శచేశారు. ఇప్పటికైనా తన మనసు మార్చుకొని ప్రపంచ మేధావి డా అంబేద్కర్ శ్రుతివనంను ఏ లక్ష్యం తో ఏర్పాటు అయిందో దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వంన్నీ డిమాండ్ చేస్తున్నాను అన్నారు.

## కళ్యాణదుర్గంలో ఘనంగా యాదవ ఆత్మీయ సమ్మేళనం.

- యాదవ కులస్తులు పైన భవిష్యత్తు కార్యాచరణపై విస్తృత చర్చ.
- డిసెంబర్ 21న యాదవ కులస్తులు మహాసభ.
- యాదవ అభ్యున్నతికి, సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత.
- ఇరవైవేల సంఖ్యలో యాదవ కులస్తులును మహాసభకు తరలింపుకు కృషి.





**కుందుర్పి, నవంబర్,10, జనసముద్రం న్యూస్ :**

నియోజకవర్గ కేంద్రంమైన కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో యాదవ ఆత్మీయ సమ్మేళన సమావేశం శనివారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల యాదవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో యాదవ కులస్తుల భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 21న నియోజకవర్గ స్థాయిలో గీతా జయంతి కార్యక్రమంతో పాటు యాదవ మహాసభను అత్యంతవైభవంగానిర్వహించనున్నట్లు ప్రకటించారు. దాదాపు 20 వేల మంది యాదవ సోదర సోదరీమణుల సమక్షంలో జరిగే ఈ మహాసభలో యాదవ సమాజ అభ్యున్నతి, సంక్షేమం, విద్యా అభివృద్ధి వంటి అంశాలపై ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

పట్టణంలో యాదవ కులస్తుల కోసం ప్రత్యేక ఫంక్షన్ హాల్ నిర్మాణం, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో యాదవ కులానికి ప్రాధాన్యత కల్పించడం, పేద విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడం వంటి అంశాలపై ఏకాభిప్రాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం మాజీ అధ్యక్షులు న్యాయవాది జయరాములు, సీనియర్ నాయకులు గొర్ల వెంకటేశులు, సత్యనారాయణ యాదవ్, గోపాలప్ప, కిరీటి యాదవ్, ఓంకార్ యాదవ్, నరసింహ యాదవ్ అడ్వకేట్, వీరు యాదవ్, ఓబులేష్ యాదవ్, పవన్ యాదవ్, బలతేజ యాదవ్, సురేష్ యాదవ్, గోవిందు, ఆనంద్, ధనుంజయ, కృష్ణమూర్తి, రాజశేఖర్, భూషణ్, తిమ్మప్ప, రఘునాథ్ పూజారి తదితరులు పాల్గొన్నారు. ఐదు మండలాల నుంచి యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభ తీసుకువచ్చారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వంశీ, మాజీ ఎంపీ మాధవ్




**బాపులపాడు/ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ జనసముద్రం న్యూస్**

బాపులపాడు మండలంలోని కాకులపాడు గ్రామానికి చెందిన జోగి మాణిక్యాలరావు కుమారుడు విషాల్, హర్షితల వివాహమహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ శుభకార్యక్రమానికి గన్నవరం మాజీ శాసనసభ్యులు . వల్లభనేని వంశీ మరియు హిందూపురం మాజీ లోకసభ సభ్యులు గోరంట్ల మాధవ్ హాజరయ్యారు.

నవ వధూవరులు విషాల్-హర్షితలను మాజీ ప్రజాప్రతినిధులు ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా, వధూవరుల కుటుంబ సభ్యులు జోగి మాణిక్యాలరావు మరియు గ్రామ ప్రజలు కలిసి గౌరవపూర్వకంగా అతిథులనుఆహ్వానించి, ఆతిథ్యమిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే వంశీ మరియు మాజీ ఎంపీ మాధవ్ రాకతో వివాహ వేడుకకు మరింత శోభ వచ్చింది.

# అధికారులు కూటమి నాయకులతో కలిసి సీఎం సభా ప్రాంగణాన్ని పరిశీలించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి.




**చిన్నమండెం జనసముద్రం న్యూస్ నవంబర్ 10**

బుధవారం 12వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇల్లులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని అధికారులు కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు భోజన సదుపాయం మరియు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి,హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు..

కావున ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ట్రాంజెండర్స్ కు గొప్ప అవకాశం

- సమాజంలో గౌరవప్రదంగా జీవించాలనుకుంటున్న వారికి
- పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న వారికి
- బెగ్గింగ్ వద్దు గౌరవప్రదమైన జీవనం ముద్దు
- భిక్షాటకం చేస్తున్నవారు వాటికి దూరంగా ఉండుటకు



**ముక్కా వారి పల్లె, జనసముద్రం న్యూస్ నవంబర్ 11:**

జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ పక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం రిజిస్టర్ నెంబర్ 136/2011 సంవత్సరము నుండి సూర్యచంద్రులు ఉన్నంతవరకు కొనసాగాలన్న గొప్ప దైవ సంకల్పం మానవసేవే మాధవ సేవ మానవత్వం మన అందరిదీ అను నినాదాలు పైన కులం, డబ్బు ,మతం ,ప్రాంతం చూడని సహాయం చేయడం అలవాటుగా మార్చుకున్న చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి సమాజంలో గౌరవంగా జీవించాలి అనుకుంటున్న ట్రాంజెండర్స్ వారికి అద్భుతమైన ఉచిత వసతితో కూడిన ఉచిత భోజన సౌకర్యం గౌరవప్రదమైన జీవనం

ప్రతి వారంలో ఒకరోజు ఆరోగ్య పరిరక్షణ కొరకు విశ్రాంత వైద్యులను ఏర్పాటు చేసి గొప్ప వైద్య సౌకర్య అవకాశాన్ని కల్పిస్తున్నారు

ప్రతి ఒక్కరూ సేవా భావంతో వారి వారి ప్రాంతాలలో ఉన్న వారికి తెలియపరిచి వారి జీవన మార్గానికి దారి చూపించగలరని తెలిపారు

**సంప్రదించవలసిన మొబైల్ నెంబర్/**

9030068619,7382868619,9703105755,9440883354,8919311024.

# పేదరికంలో ఉన్న మహిళకు వైఎన్ఆర్ ఛారిటీల చేయూత!

## కంకిపాడు మండలం, ఈడుపుగల్లులో నివాసికి బడ్డీ కొట్టు అందజేత






**ఈడుపుగల్లు: జనసముద్రం ప్రతినిధి సురేష్**

పేదరికంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక మహిళకు వైఎన్ఆర్ ఛారిటీస్ అండగా నిలిచింది. కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామానికి చెందిన సంకూరి కామేశ్వరి తన జీవనోపాధి కోసం సహాయం అవసరం ఉన్న స్థితిలో, వైఎన్ఆర్ ఛారిటీస్ సేవలను గురించి తెలుసుకున్నారు.

ఆమె వెంటనే ఛారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ను సంప్రదించగా, ఆయన ఉదారతతో తక్షణమే స్పందించారు.

పేద మహిళ పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న జయప్రకాష్, ఆమెకు సొంతంగా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో, తక్షణ సహాయంగా ఒక బడ్డీ కొట్టును (చిన్నపాటి దుకాణం) అందజేశాడు.

ఈసందర్భంగాయలమంచిలిజయప్రకాష్ మాట్లాడుతూ, "పేదరికంలో ఉన్నవారికి అండగా నిలవడం మా బాధ్యత. సంకూరి కామేశ్వరి ఈ బడ్డీ కొట్టు ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరుకుంటున్నాము. భవిష్యత్తులో కూడా మా సేవలు కొనసాగుతాయి" అని తెలిపారు.

జీవనోపాధికి మార్గం చూపించినందుకు సంకూరి కామేశ్వరి వైఎన్ఆర్ ఛారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ చొరవను గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు అభినందించారు.

# తిరోగమనములో చంద్రబాబు పాలన.. ప్రమాదంలో ప్రజల ప్రయోజనాలు

- కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదాం...
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం...
- రచ్చబండ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,రమేష్ కుమార్ రెడ్డి లు




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 10**

తిరోగమనడంలోచంద్రబాబు పాలన సాగుతోందని, ప్రజల ప్రయోజనాలు ప్రమాదంలో పడ్డాయని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలంలక్కిరెడ్డిపల్లె టౌన్,అప్పకొండయ్యగారిపల్లె, రెడ్డివారిపల్లె,బూడిద నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ శ్రీకాంత్ రెడ్డిముఖ్య అతిథులుగా పాల్గొనిప్రజలతో మమేక మయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న పాలనలో ప్రజల సంక్షేమం ప్రజల ముంగిటికి చేరిందన్నారు, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేదల కలలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య హక్కును ధనికుల ఆస్తిగా మార్చే కుట్ర జరుగుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు పాలనను తిరోగమన పాలనగా అభివర్ణిస్తూ, ఆయన పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.వైద్యాన్ని పేదల దరిదాపుల నుంచి దూరం చేయాలనే ప్రయత్నానికి ప్రజలే అడ్డుగోడగా నిలవాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి సంకల్పించిన ప్రజావైద్య విధానాన్ని కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని పిలుపునిచ్చారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అవి పేదల ఆరోగ్య భద్రతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆ నిర్మాణాలను అడ్డగించే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో రచ్చబండలు ఏర్పాటు చేసి సంతకాల సేకరణను బలోపేతం చేయాలని, ఆ తర్వాత గవర్నర్కు సంతకాల ప్రతులు అందజేసి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాలని సూచించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇది ప్రజా ఉద్యమం కావాలన్నారు. పౌరసమాజం, మేధావులు, ప్రజాసంఘాలు అందరూ కలిసిరావాలని పిలుపు నిచ్చారు.

రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూకబ్జాలు, అధికార దుర్వినియోగాలు విస్తరించాయని శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.

ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే వారిపై దాడులు జరుగుతుండడంప్రజాస్వామ్యానికిఅవమానమనిఆయ నవిమర్శించారు. రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలు లేవు. అరాచక పాలన ముదురు తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం భిక్షాటన జరగకూడదని జీఓ జారీ చేసినా, నిజమైన భిక్షగాడు చంద్రబాబే అని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు వేల కోట్లు అప్పులు తెచ్చి, ఇప్పటివరకు రూ. 2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా కుదేలైందని, భవిష్యత్తు తరాలపై అప్పు భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. గత జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేవని, ప్రజలు భరోసా, సురక్షతో జీవించేవారన్నారు. అయితే ఇప్పుడు ఆ సంక్షేమం కనుమరుగైపోయిందని, ప్రజలు మళ్లీ ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హుందాగా, ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో చిచ్చులు రేపే ప్రయత్నాలు చేస్తున్నవారికి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు

జగన్ 2.0 లో కార్యకర్తల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ఉంటుందని, కార్యకర్తల త్యాగం, కృషి పార్టీ బలానికి వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, పార్టీ బలోపేతం కోసం ఎప్పటికీ కార్యకర్తలతోనే ఉంటానని శ్రీకాంత్ రెడ్డి భరోసానిచ్చారు.

ప్రస్తుత కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి నిలిచిపోయిందని, పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం లభించడం లేదని హిందూపురం పరిశీలకులు రమేష్ రెడ్డి విమర్శించారు. ప్రజల ప్రగతిని పక్కనబెట్టి అధికార కూటమి వ్యక్తిగత స్వార్థాలకే ప్రాధాన్యం ఇస్తోందని మండిపడ్డారు.ఏ అంశం అడిగినా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క మాటే అది అమరావతి అనిఅంటున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు నెలకొన్నాయని, ప్రతి రంగంలో అనిశ్చితి చెలరేగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికార పార్టీ చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు వైఎస్ఆర్ సీపీ శ్రేణులు తిప్పి కొట్టాలన్నారు.చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను మభ్యపెట్టే మాయాజాలమని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రంలో అక్రమ, కల్తీ మద్యం ఏరులై పారుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన రమేష్ రెడ్డి, ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోందని విమర్శించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, విద్యా రంగం, ఆరోగ్య రంగం తదితరాలను ప్రైవేటీకరణ దిశగా నెట్టడం దుర్మార్గమని ఆయన అన్నారు. "ప్రజా సంపదను ప్రైవేటు చేతుల్లోకి నెట్టడం అంటే సామాన్య ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టడంఅని మండిపడ్డారు.రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొని ప్రజాస్వామ్యానికి గౌరవం తీసుకురావాలి అని రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కాలాడి ప్రభాకర్ రెడ్డి, అంపబతుని రెడ్డయ్య, సర్పంచ్ చెంద్రాయుడు, జనార్దన్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆమీర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాజహాన్,మాజీ మండల వైస్ ఎంపిపి సిద్ధక రామచంద్రా రెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్సులు వినయ్ కుమార్ రెడ్డి,

అంపాబత్తిన రమేష్, ఛాన్ బాష,నవాజ్, మన్సూర్, ఫయాజ్,ఇస్మాయిల్, గౌస్ పీరా,టెంకాయల బాష, ఖాసీం, మధుసూదన్ రెడ్డి,చెన్నకేశవ రెడ్డి,ఇర్ఫాన్, చంద్ర మోహన్ రెడ్డి, సెల్వరాజ్,విశ్వనాథ రెడ్డి,సైమన్,బాబయ్య, వరుణ్ కుమార్, జీవన్ రెడ్డి,శ్రీనివాసులు, రెడ్డయ్య రాజు,రవికుమార్ రెడ్డి,మోహన్రెడ్డి,సుధాకర్రెడ్డి,రాజబాబు,రవిరెడ్డి, నల్లా యర్రంరెడ్డి, నెర్సుపల్లె యర్రం రెడ్డి,కొండా ప్రసాద్ రెడ్డి,కాలాడి నాగిరెడ్డి,సోషియల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రెడ్డి,గొర్ల వినోద్ కుమార్ రెడ్డి పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య విద్య అందుబాటులో ఉంచాలి-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి







**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:10:**

తూర్పుగోదావరి జిల్లాఅనపర్తి నియోజకవర్గం, బిక్కవోలుమండలం,తొస్సిపూడి గ్రామంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగామాజీ శాసనసభ్యులు సత్తి సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ,వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే నిరుపేదలకు వైద్య విద్య, వైద్యం రెండూ అందని ద్రాక్షగా ఉండిపోతాయన్నారు.ప్రతి ఒక్కరికి వైద్యవిద్యను అందుబాటులో రావాలి అంటే వైద్యకళాశాలలను ప్రైవేటు పరం చేయకూడదు. ప్రభుత్వంమే నడపాలి అని కానీ ఇప్పటి ప్రభుత్వం ఈ వైద్యకళాశాలలను ప్రవేటు పరం చేస్తున్న సందర్భంగా ప్రజావ్యతీరేఖతను ప్రభుత్వంకు తెలిసేలాప్రతిఒక్కరూస్వచ్చందంగావచ్చిసంతకాలసేకరణలోపాల్గొనాలన్నారు.

ఈ కార్యక్రమంలో పోతుల వర ప్రసాద్ రెడ్డి (బుజ్జి) (బిక్కవోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్), ద్వారంపూడి వీర వెంకట రామారెడ్డి (తంబి) (గ్రామ ఉప సర్పంచ్), నల్లమిల్లి త్రినాధ్ రెడ్డి (బాబి) (గ్రామ అధ్యక్షులు), కర్రి సుబ్బారెడ్డి, ద్వారంపూడి వెంకటసత్యనారాయణ రెడ్డి (అబ్బులు), తేతలి శేఖర రెడ్డి, కర్రి వరలక్ష్మి, గుబ్బల అన్నవరం (మాజీ సర్పంచ్), విస్సాకోటి సుబ్బారావు (మాజీ సర్పంచ్), పలివెల జార్జి, మల్లిడి జగ్గిరెడ్డి (మాజీ వీఆర్ఓ), తేతలి రామారెడ్డి (కొట్టు రాము),సి.ఎచ్. చాణిక్య, మేడపాటి వెంకట కృష్ణా రెడ్డి, మేడపాటి ఆంజనేయ రెడ్డి, దాకమూర్తి అప్పన్న, పల్లి రాముడు, పల్లి రమణ తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి లో వెల్లివేరిసిన మత సామరస్యం

- హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో 11 ఏళ్ల నుండి అయ్యప్పస్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం
- హెల్పింగ్ మైండ్స్ సేవలను కొనియాడిన అయ్యప్పస్వామి భక్తులు
- సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు.




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 10:**

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదాన సేవలు,ఆకలితోఉన్నవారికోసం మదనపల్లి, గుర్రంకొండ ప్రాంతాల్లో ఫుడ్ బ్యాంక్ సేవలు, అమ్మాయిల కోసం సానిటరీ ప్యాడ్ బ్యాంక్ సేవలు,క్యాన్సర్ భాదితులకు హెయిర్ డోనేషన్,ఆఖరి చూపు కోసం ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ బాక్స్ వంటి సేవా కార్యక్రమాలతో పలువురికి ఆదర్శంగా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ గత 11ఏళ్ల కాలం నుండి హిందు, ముస్లిం, క్రిస్టియన్ సోదరుల మత సామరస్యం తో సోదర భావాన్ని పెంపొందిస్తూ పవిత్రఅయ్యప్పస్వామిమాల ధరించినఅయ్యప్పస్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఆదివారం జ్ఞానోదయా హై స్కూల్ నందు

అయ్యప్పస్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మొదలు అయ్యప్ప స్వామి చిత్ర పటానికి పూజ నిర్వహించి, హారతి ఇచ్చి కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ బృందం అన్నదాన వితరణ చేశారు.

హెల్పింగ్ మైండ్స్ సేవలు మరువలేనివని సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని అయ్యప్పస్వామి భక్తులు కొనియాడారు.

హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి ఏటా సోదర భావం తో, మత సామరస్యాన్ని పెంపొందిస్తూ అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఖాదర్ ఖాన్,సునీల్, హనీఫ్,సమీర్,కమ్మల ఆనంద్,నవీన్, సాయి దీపక్,రాహుల్,అమీన్,సైస వలి, ఉమర్, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో పాయిజన్



**జనసముద్రం న్యూస్ ,జమ్మికుంట నవంబర్ 10**

జమ్మికుంటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తర్వాత 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు కడుపునొప్పితో బాధపడడంతో ఉపాధ్యాయులు వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు .ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉంది .కాగా, మధ్యాహ్నం భోజనంలో పెట్టిన గుడ్లు వాసన వచ్చాయని అన్నంలో పురుగులు ఉన్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

ఈ ఘటనపై అధికారులు విచారిస్తున్నారు.

ఈ ఘటనపై బండి సంజయ్, పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు, బిజెపి నాయకులు ఫుడ్ పాయిజన్ కు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు 10 మద్యం బాటిల్స్ సీజ్  ఒకరు అరెస్ట్



**జనసముద్రం  నవంబర్ 10 అర్ధవీడు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు**

ప్రకాశం జిల్లా కంభం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అర్ధవీడు మండలం చెర్లో దొనకొండ గ్రామ బస్ స్టాప్ వద్ద అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్నాడని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడులలో సదరు వ్యక్తి వద్ద మొత్తం 10 లిక్కర్ బాటిల్స్ సీజ్ చేయడం జరిగింది. బి. శ్రీనివాసు (చెర్లో దొనకొండ (గ్రామం) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కంభం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. కొండారెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మిన, బెల్ట్ షాపులు నిర్వహించిన, అక్రమంగా మద్యం తరలించిన లేదా నిల్వ ఉంచిన,మద్యం విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ఎవరైనా సమాచారం ఇచ్చిన పక్షంలో వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ ఎస్. కొండారెడ్డి తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ కె. ప్రేమ్ కుమార్ మరియు సిబ్బంది జి. రంగనాయకులు, శివాజీ, భాష, షంషీరు పాల్గొన్నారు.




## యాంటీ ర్యాగింగ్ పై ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు :జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**- యాంటీ ర్యాగింగ్ కమిటీ, ఎప్పటికప్పుడు మీటింగ్స్ నిర్వహించి విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి**
**- ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**





**జనసముద్రం న్యూస్ నవంబర్. 10.నల్గొండ జిల్లా**

నల్లగొండ పట్టణ కేంద్రంలో మెడికల్ కాలేజ్‌లో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలి అని, తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మేల్కొనాలని, సీనియర్లు, జూనియర్లు అని బేదం వీడనాడుతూ,నేటి సీనియర్లు ఒకప్పుడు జూనియర్లు అనే విషయం మరచిపోవద్దు అని అన్నారు.

తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్‌కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మానసికంగా లేదా శారీరకంగా అవమానపరచడం, భయపెట్టడం, భయం కలిగేటట్లు చేయడం, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్థాలు జరుగుతాయని, చట్టాలు కూడా చాలా పటిష్టంగా ఉన్నాయని,

ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయని చెప్తూ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ ర్యాగింగ్ అనే భూతాన్నికళాశాలనుండితరిమేయాలనిసూచించారు. ఎంతో కష్టపడి చదివి మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకొని ర్యాగింగ్ అనే  క్షణిక పాశవిక ఆనందానికి చేస్తే, కేసులు నమోదై, జైలు కి వెళ్తే వారి తల్లిదండ్రులు ఎంత బాధపడతారో కూడా గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్గొండ కె శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చిన జలసాధన సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు






**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 10:**

పల్నాడుజిల్లా కారంపూడి ఎమ్మార్వో కి వరికపుడిసెల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించవలసిందిగా కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరికపుడిసెల జలసాధన సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు మొదలగు వారు పాల్గొనడం జరిగింది. వారిలో.... మేకపోతు శ్రీనివాసరెడ్డి(సీపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి), బత్తుల వీరయ్య, కొక్కెర సురేష్, దొంతా అంజి(వైసిపి మండల ప్రధాన కార్యదర్శి), పొందుగల శ్రీను (వైసీపీ నాయకులు), చిలుకూరి రవీంద్రారెడ్డి(వైసిపి నాయకులు), పోలేపల్లి అబ్రహం లింకన్(ఎంసిపిఐ స్టేట్ కమిటీ మెంబర్), షేక్ సైదా(సీపిఐ కారంపూడి మండల కార్యదర్శి), సూరే హనుమంతరావు(సీపిఐ కారంపూడి పట్టణ కార్యదర్శి), ఎంసిహెచ్.కోటిరెడ్డి(సిపిఐ కారంపూడి మండల సహాయ కార్యదర్శి), పాకాల శశి దేవి(కారంపూడి పట్టణ మహిళా కార్యదర్శి), ఏకె. నాగమణి(సీపిఐ పల్నాడు జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు),గురజాలఅప్పారావు(ఎస్వీజేపీపిఎస్అధ్యక్షులు), తూము శ్రీనివాస్ ముదిరాజ్ (కాంగ్రెస్ పార్టీ ఏపిసిసి మెంబర్) సీపిఐ కారంపూడి మండల సభ్యులు తండా సైదాబీ,నూనె వెంకటేశ్వరావు, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఒంటేరు పోలయ్య, చల్లంచర్ల రౌద్రయ్య, ఏకె.మణికంఠ,శెనగపాటి బ్రహ్మాచారి, గాలం శ్రీనివాస్, పి.మణి, షేక్ మహబూబ్ సుభాని ఉన్నారు.

సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...

"గత 70 సంవత్సరాలుగా వరికపుడిసెల ప్రాజెక్టు నిర్మించాలని అనేక సందర్భాలలో రైతులు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలకు స్పందించి ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేశారు. కానీ ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీని ఫలితంగా దాదాపు 80 వేల ఎకరాలకు సాగునీరు లేక ఆఖరికి త్రాగునీరు కూడా లేక ఎగువ పల్నాడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కృష్ణా నదికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండి కూడా త్రాగడానికి నీళ్లు దొరకని పరిస్థితి. ఎందుకంటే ఈ ఎగువ పల్నాడు ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఇక్కడ రైతులు దాదాపు 1500 అడుగుల లోతు వరకు బోర్లు వేసిన చుక్క నీరు పడక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మరికొందరు రైతులు వలసలు వెళ్ళిపోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎడారిగా మారే విను ప్రమాదం పొంచి ఉంది.

కావున వరికపుడిసెల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించి ఎగువ పల్నాడు ప్రజల నీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రజలను మోసాగిస్తున్న కూటమి ప్రభుత్వం



**పుల్లల చెరువు,నవంబర్ 11 జనసముద్రం న్యూస్.**

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఉడుముల.అరుణారెడ్డి      ఆరోపించారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకారణకు నిరసిస్తూ మండల కేంద్రమైన పుల్లల చెరువు లో సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.

ఈసందర్భంగాఉడుముల.అరుణారెడ్డి మాట్లాడుతూ, మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం చేస్తామనడం సిగ్గు చేటన్నారు.

కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు  వైద్య విద్యను దూరం చేయాలని చూస్తోందని ఆమె అన్నారు.

కూటమిచేస్తున్నఅవినీతి,అక్రమాలనుప్రశ్నిస్తున్నందుకేవైసిపి నాయకుల పై  తప్పుడు కేసులు బనాయిస్తూ జైలు కు పంపుతున్నారని ఆమె ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి,అక్రమాలను, తప్పుడు నిర్ణయాలను ఎండగడుతూ,తూర్పార బడుతున్న ఎర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తిచంద్రశేఖర్ ను విమర్శించడం వారి అవివేకానికినిదర్శనమన్నారు వైసిపి హయాంలో రాష్టాభివృద్ధి జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వలో పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నిసంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు

కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి తామేదో ప్రజలను ఉద్ధరించినట్లుగాతప్పుడు ప్రచారం చేసుకుంటుందని ఆమె ఆరోపించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల చేతిలో కూటమి ప్రభుత్వానికి చావుదెబ్బ తప్పదని ఆమె హెచ్చరించారు

గ్రామంలోని ముస్లింవీధి,ఎస్సీ పాలెంలో ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట. జానకీ రఘు,.ఎస్టీ సెల్ రాష్ట్ర మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ అరునాబాయి,నాయకులుఎల్.ప్రసాద్, కె.కాశయ్య,ఎం.వాసు,కె.లక్ష్మయ్య,బి.వీరారెడ్డి,మహిళానాయకురాలు    వేముల.రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రభోత్సవం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగావిరాజిల్లుతున్నశ్రీభ్రమరాంబమల్లేశ్వర స్వామివారిఆలయంలోకార్తీకమాసంపురస్కరించుకుని మూడవ సోమవారం కావటంతో స్వామి వారి దర్శనానికి వేకువజాము నుంచి భక్తులు, శివ భక్తులు క్యూలైన్లో క్యూ కట్టారు. తెల్లవారుజామునే దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు ,మామిడి తోరణాలు ,అరటి బోదెల తో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

అర్చకులు గర్భాలయంలో కొలువైన స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాల తో అభిషేకాలు



చేశారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టు కింద దీపారాధన చేశారు. హరిహర మహాదేవ అంటూ వందలాది మంది భక్తులు శివ నామస్మరణ చేస్తు స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి అశ్వ వాహన రథంలో గంగా పార్వతీ సమేత శివదేవుని ఉత్సవమూర్తులను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి





దంపతులు,రథంవద్దకొబ్బరికాయలు కొట్టి బలిహరణ సమర్పించారు.అనంతరంరథోత్సవం ప్రారంభమైంది స్వామివారు క్షేత్ర పురవీధుల్లో అటహాసంగా

అశ్వరథంపై ఊరేగారు రధం వెనక ప్రభ వాహనం భక్తులకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో

ఏఈఓ భద్రాజి, ఏఈఓ రమణ రాజు, సూపర్నెంట్ కే వి డి ప్రసాద్, ఏ ఈ వెంకటేష్ తదితరులున్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ ఉలవలను రైతులకు పంపిణీ చేసిన యనమల మదన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 10**

లక్కిరెడ్డిపల్లిలోని రైతు భరోసా కేంద్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సబ్సిడీ ఉలవలను అర్హులైన రైతులందరికీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మదన్మోహన్ పంపిణీ చేశాడు ఆయనమాట్లాడుతూ... మన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో మన మండలానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకు (సబ్సిడీకి) నాణ్యమైన ఉలవలను వ్యవసాయ రైతులందరికీ అందించాలని నిర్ణయించడం జరిగింది.కావున ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రంలో ఉలవలను అందుబాటులో ఉంచడం జరిగింది. కేవలం మన లక్కిరెడ్డిపల్లి మండలానికి మాత్రమే 300 క్వింటాలు ప్రకటించడం జరిగింది.కావున అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరాడు

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ యమ్ డి షఫీ నాయక్, మండల బిజెపి అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, హాస్పిటల్ అభివృద్ధి మేంబర్ భాస్కర్ రెడ్డి, రౌతు శివశంకర్ తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, మల్లీ, బిజెపి కృష్ణయ్య కావాలి ఆంజనేయులు, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్, గురు స్వామి రమణ,మల్లీ నాయుడు, వీరభద్ర నాయుడు, బాలుర హై స్కూల్ చైర్మన్ చింతకుంటపల్లి బాబు, ధన కుమార్, రమణ, మల్లికార్జున, మహమ్మద్, డీలర్ అన్వర్, రమణయ్య లక్కిరెడ్డిపల్లి మండలం వ్యవసాయ రైతులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతినెల పీఎం ఎస్ఎంఏ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల అందించిన శాశ్వతదాత సముద్రాల ప్రకాష్ (యుఎస్ఏ) ధర్మపత్ని రేణుక

**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్10:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ లో 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమం వెలుగూరు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో సాగింది.

ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, గుండా నరసింహారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, ఆతుకూరి అంజని, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఆరే అమరేశ్వరి,ఊటుకూరు వాణి, ఆర్డీఎస్కే జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజశ్రీ , సూపర్వైజర్ ఎస్కే కరిముల్లా ,ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి , హెల్త్ అసిస్టెంట్ఎం.లాలునాయక్తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో



# అరబిందో కంపెనీ నుంచి రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే ఇప్పించాలి : 104 సిబ్బంది డిమాండ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 10**

పల్నాడు జిల్లా లో గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవని గా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది మాత్రం సమస్యలు వలలో చిక్కుకొని వున్నారు.చాలి చాలని వేతనాలు తో ఉద్యోగాలు చేస్తున్నారు. అరబిందో నుండి రావాల్సిన బకాయిలు అనగా గ్రాట్యువిటీ ఎర్న్ లీవ్ లు డబ్బులు విషయం లో అన్యాయం జరిగింది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందొ నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలి అదేవిధంగా ప్రస్తుత యాజమాన్యం అయిన భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోకుండా ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి పెట్టి పనిచేయిస్తూ నిబంధనలను ఏ మాత్రం పాటించటం లేదు. ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ పే స్లిప్స్ కూడా ఇప్పటి వరకు ఉద్యోగులకు అందచేయలేదు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులు తో మీటింగ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని మాచర్ల పట్టణంలోని సిఐటియు ఆఫీసులో డిమాండ్ చేశారు.

**డిమాండ్స్**

1.డి.ఈ.ఓ లకు ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జీవో ప్రకారం 18,500 జీతం ఇవ్వాలి.

2).104 లో ఫార్మాసిస్ట్ ని నియమించాలి అప్పటివరకు డి. ఈ ఓ లకు డ్రగ్స్ నిర్వహణ బాధ్యత లు తప్పించాలి.

3)2020 సం. తర్వాత జాయిన్ అయిన వారికి ఎవరికి జీతాల పెంపు లేనందున గత ఐదున్నర సంవత్సరాలు గా ఆర్థిక ఇబ్బందులు





పడుతున్నాము. కావున మాకు అందరికీ ప్రస్తుత అవుట్ సోర్సింగ్ జీఓ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలి. (5). సంవత్సరాలనుండి సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు చెయ్యాలి.

4).పూర్తి స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టి బఫర్ సిబ్బంది ని ఆర్.ఎఫ్.పి నిబంధనలు ప్రకారం నియమించి ఉద్యోగుల మీద అదనపు భారం తగ్గించాలి.

5)ఉద్యోగులకు క్యాజువల్ లీవ్ లు అమలు చెయ్యాలి.

6)పి.యఫ్. ఇ యస్. ఐ లో విధించిన కోతలు



సరిచేసి యాజమాన్యం వాటా యాజమాన్యం చెల్లించాలి.

7.ఈఎస్ఐ పూర్తి స్థాయిలో అమలు చేసి అమలుకి నోచుకోని ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇప్పించాలి.

8.డి.ఈ.ఓ ఎతర పనులు డి. ఈ. ఓ లకు అప్పగించకూడదు. వాటర్ క్లోరిన్, డ్రగ్ రికార్డులు నిర్వహణ లాంటి పనులు అప్పగించకూడదు.

9.వెహికిల్ కి ఇన్సూరెన్స్, ఫిటినెస్ లు వెంటనే చేయించాలి.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు కోటిరెడ్డి, ట్రెజరర్ పి.ఏ.కె జిలాని, కార్యదర్శి డి.బాలు, కమిటీ సభ్యులు ఎస్ కె సుభాని, బాలకిరణ్ మరియు సత్యానందం, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతమని అభినయ్ అర్చరి అండర్ 14 విభాగంలో బంగారు పతకం సాధించాడు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 10**



లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగ పల్లెకు చెందిన చింతామాని హరినాథ్, ( అభి డిజిటల్ ఎలక్ట్రానిక్స్ యజమాని) ప్రసన్న కుమారుడు చింతమాని అభినయ్, నాగార్జున మోడల్ స్కూల్, కడపలో 8వ తరగతి చదువుతున్నాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నవంబర్ 7 నుండి 9 వరకు జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ఐ అంతర్ జిల్లాల ఆర్చరీ పోటీల్లో, అభినయ్ తన ప్రతిభను చాటుతూ కాంపౌండ్ బౌ అండర్-14 కేటగిరీ టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించాడు.

అభినయ్ సాధించిన ఈ విజయం లక్కిరెడ్డిపల్లె మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఉపాధ్యాయులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, బంధువులు శ్రేయోభిలాషులు అతనిని అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పశువుల వెంకటరమణ మృత దేహానికి నివాళులర్పించిన యనమల మదన్మోహన్





**లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం న్యూస్ నవంబర్ 10**

కుర్నూతల గ్రామం ఎగువ వడ్డేపల్లి కు చెందిన టిడిపి కార్యకర్త పశువుల వెంకటరమణ మరణించిన విషయం తెలుసుకొనిఆయన మృత దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,పరామర్శించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మందమోహన్ నివాళులర్పించిన వారిలో రమణ, కాట గానిరమణ,మనపోటీ రమణ, వైయస్ రమణ కుర్నూతల గ్రామం టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# శ్రీ వారి నిత్యాన్నదానానికి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు సోమవారం రూపాయలు 2,00,116/-విరాళంగా అందజేశారు .అందులో భాగంగా పత్తిపాడు చెందిన పుట్ట వెంకట సూర్యనారాయణ దంపతులు1,00,000/-, దంపతులు నూజివీడు చెందిన వి. పద్మావతి దంపతులు రూపాయలు 1,00,116/- ఆలయా కార్యాలయం లో జమ చేశారు . దాతలకు దేవస్థానం సూపర్నెంట్లు సుబ్రహ్మణ్యం మరియు హయగ్రీవ చార్యులు విరాళం బాండ్లను అందజేసి దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.





# శ్రీ కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు



**దొనకొండ నవంబర్ 10 జనసముద్రం :**

మండల కేంద్రంలో ని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని తెల్లవారుజామున నాలుగు గంటల నుండి దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ అన్నపూర్ణ సహిత కాశి విశ్వేశ్వరునికి మహన్యాస పూర్వకంగా నమక చమకాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకముగా అలంకరించి శివ నామ అష్టోత్తర సహస్రనామ అర్చనలు నిర్వహించి శ్రీ గోవిందమాంబ సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు తదనంతరం మహా నైవేద్య సమర్పించి మంగళ హారతి ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని కార్తీక దీపాలు వెలిగించి హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మహా మంత్రం ఆశ్రమమంతా మారుమ్రోగింది వచ్చిన భక్తులకు ఆశ్రమ ప్రధాన అర్చకులు మణిబాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేయగా శ్రీ భైరవానంద స్వామి పరివేక్షించారు

# యువ యూపీఎస్సీ అధికారులు లక్కిరెడ్డిపల్లి మండలం సందర్శన

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 10**

యువ యునైటెడ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రోజులపాటు లక్కిరెడ్డిపల్లి మండలంలోని బి ఎర్రగుడి , దీన్నే పాడు, కుర్నూతుల గ్రామాలను సందర్శించనున్నారని తెలిపారు గ్రామాలలో విద్య వైద్యం త్రాగునీరు సరఫరా తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన యువ అధికారులు తరుణ్ యాదవ్ ఐపిఎస్ ,హర్షవర్ధన్ ఐఎఫ్ఎస్ ,తన్మయ జహ ఐఆర్ఎస్ సౌరబ్ కుమార్ ఐఆర్ఎస్ ,తనక ఆనంద్ ఐ ఆర్ ఎం ఎస్ తదితర యువ అధికారులు పాల్గొన్నారు




అనంతరం బి ఎర్రగుడి సచివాలయం సందర్శించి గ్రామస్తులు మాట్లాడి వివరాలు సేకరించారు

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రెడ్డయ్య మరియు పిఓపిఆర్డి ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ వ్యవసాయ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు

# ఈశ్వరయ్యని అభినందించిన ఏపీయూడబ్ల్యూజే సభ్యులు




**జనసముద్రం న్యూస్, ఒంగోలు, నవంబర్ 10:**

సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ఒంగోలు చేరుకున్న జి. ఈశ్వరయ్య ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి. సుబ్బారావు , రాష్ట్ర కార్యదర్శి ఆలుగుల సురేష్ , ప్రకాశం జిల్లా కార్యదర్శి డి. కనకయ్య, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు బి. వెంకట్రావు ,యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళి ,నాగేశ్వరరావు, శరత్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram